GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 320 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం 11-07-2024 | పేజీలు : 3

రైతు భరోసా' ఇచ్చేందుకు
దృఢ సంకల్పంతో ఉన్నాం : భట్టి

టీ మీడియా, జులై 10,ఖమ్మం సిటీ బ్యూరో : రైతు భరోసా పథకంపై ఖమ్మం కలెక్టరేట్‌లో మంత్రులు వర్క్ షాప్ నిర్వహించారు. రైతు భరోసా అమలుపై ప్రభుత్వం విధివిధానాలను ఖరారు చేయబోతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రైతులు, పార్టీల అభిప్రాయం అనంతరం పథకం అమలు అవుతుందని చెప్పారు. రైతుల శ్రమను గుర్తించి ఈ వర్క్ షాప్ ఏర్పాటు చేశామని భట్టి అన్నారు. రాష్ట్రంలో రైతుల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి తుమ్మల తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ఏకపక్ష నిర్ణయాలను తావు లేదన్నారు.గత ప్రభుత్వంలో పథకాలు అమలు చేసేప్పుడు అభిప్రాయ సేకరణ ఉండేది కాదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాభీష్టం మేరకు పనిచేస్తుందని ఆయన చెప్పారు.

భూపరిహారంలో....
మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోండి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఎంత ఎక్కువ వస్తుందో అంత దక్కేలా చూడాల
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న మంత్రి తుమ్మల

టి మీడియా, జూలై 10, హైదరాబాద్: జాతీయ రహదారులకు భూ సేకరణ విషయంలో మానవీయ కోణంలో వ్యవహరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. నిబంధనల ప్రకారం లిఎంత ఎక్కువ పరిహారం వస్తుందో అంత రైతులకు దక్కేలా చూడాల న్నారు. తెలంగాణలో భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్ హెచ్ఏఐ) పరిధిలో రహదారుల నిర్మాణానికి ఎదురవుతున్న సమస్యలపై డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం నుంచి సహకారం ఉన్నా భూ సేకరణ ఎందుకు ఆలస్యమవుతోందని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. భూములకు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ధరలు తక్కువ ఉండడం, మార్కెట్ ధరలు ఎక్కువగా ఉండడంతో భూములు ఇచ్చేందుకు రైతులు ముందుకు రావడం లేదని కలెక్టర్లు తెలిపారు. స్పందించిన ముఖ్యమంత్రి తరతరాలుగా వస్తున్న భూములను రైతులు శాశ్వతంగా కోల్పోతున్నారనే విషయాన్ని గుర్తించాలన్నారు. కలెక్టర్లు రైతులతో పిలిచి మాట్లాడి వారిని ఒప్పించాలని సూచించారు.రీజినల్ రింగ రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం, ఉత్తర భాగం వేర్వురుగా చూడొద్దని, ఆ రెండింటికి కలిపి ఒకే నెంబర్ కేటాయించాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరగా, ఆయన సూత్రప్రాయంగా ఆమోదం తెలిపినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఆ ప్రక్రియకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, ఎన్ హెచ్ఏఐ మధ్య త్రైపాక్షిక ఒప్పందం (ట్రైపార్టియేట్ అగ్రిమెంట్) కుదుర్చుకోవాల్సి ఉంటుందని అధికారులు చెప్పారు. వెంటనే దానిని పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణలో ఉన్న ఆటంకాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అలైన్ మెంట్ విషయంలో పొరపడి కొందరు రైతులు కోర్టును ఆశ్రయించారని, దాంతో హైకోర్టు స్టే ఇచ్చిందని యాదాద్రి భువనగిరి కలెక్టర్ హన్మంత్ కె.జెండగే తెలిపారు.

స్టే తొలగింపునకు వచ్చే శుక్రవారం నాటికి కౌంటర్ దాఖలు చేయాలని కలెక్టర్ కు ముఖ్యమంత్రి సూచించారు. నాగ్ పూర్-విజయవాడ కారిడార్ లో ఖమ్మం జిల్లాలో భూ సేకరణ పరిస్థితి ఏమిటని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఖమ్మం సమీపంలోని విలువైన భూముల గుండా రహదారి పోతుందని, పరిహారం విషయంలో రైతులను ఒప్పిస్తున్నామని ఖమ్మం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తల్లాడ-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ రహదారి పనులు సాగుతున్నందున, ప్రస్తుతం ఖమ్మం నుంచి అశ్వారావుపేట వరకు ఉన్న జాతీయ రహదారిని రాష్ట్ర రహదారిగా మార్చుకోవాలని ఎన్ హెచ్ఏఐ అధికారులు సూచిస్తున్నారని, దానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించవద్దని, జాతీయ రహదారిగానే దానిని కొనసాగించాలని మంత్రి తుమ్మల అభిప్రాయం వ్యక్తం చేశారు.అనంతరం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ నాగ్ పూర్-విజయవాడ కారిడార్ లో భాగంగా నిర్మిస్తున్న రహదారిలో పెద్ద గ్రామాలున్న చోట సర్వీసు రోడ్లు నిర్మించాలని, రైతులు పొలాలకు వెళ్లేందుకు వీలుగా అవసరమైన చోట్ల అండర్ పాస్ లు నిర్మించాలని ఎన్ హెచ్ఏఐ అధికారులను కోరారు. ఈ అంశాన్ని పరిశీలిస్తామని ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్టు సభ్యుడు అనిల్ చౌదరి బదులిచ్చారు. జాతీయ రహదారుల వెంట వ్యవసాయ వాహనాలు, రైతులు వినియోగించుకునేలా గ్రావెల్ రోడ్లు నిర్మించాలనే ప్రతిపాదన సమీక్షలో వచ్చింది. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్టు సభ్యుడు అనిల్ చౌదరి తెలిపారు. గ్రావెల్ రహదారి నిర్మించడం వలన రైతులకు ఉపయోగపడడంతో పాటు భవిష్యత్తులో రహదారి విస్తరణకు ఇబ్బందులు ఉండవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

సమన్వయంతో ముందుకు సాగండి

ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల, విజయవాడ-నాగ్ పూర్ కారిడార్ రహదారులకు సంబంధించి అటవీ శాఖ భూముల బదలాయింపు సమస్య సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వచ్చింది. స్పందించిన ముఖ్యమంత్రి అటవీ భూములకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూములు కేటాయించాలని నిజామాబాద్, మంచిర్యాల, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లకు సూచించారు. ఈ విషయంలో రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూములను అటవీ శాఖకు బదలాయించి అటవీ శాఖ భూములను తీసుకొని రహదారుల నిర్మాణానికి ఉన్న ఆటంకాలను తొలగించాలని ముఖ్యమంత్రి సూచించారు. వివిధ శాఖల పరిధిలోని యుటిలిటీస్ తొలగింపునకు సంబంధించి చెల్లింపులు వేగవంతం చేయాలని, ఏవైనా సమస్యలుంటే ఎన్ హెచ్ఏఐతో సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్ -మన్నెగూడ రహదారి పనులు సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. అందుకు ఎన్‌హెచ్ ఏఐ అధికారులు అంగీకరించారు.

రెండు నెలల్లో హైదరాబాద్-విజయవాడ విస్తరణ పనులు

హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి ఆరు వరుసల విస్తరణ పనులకు భూ సేకరణ పూర్తయినందున వెంటనే పనులు చేపట్టాలని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్టు మెంబర్ అనిల్ చౌదరిని కోరారు. రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామని ఆయన బదులిచ్చారు. సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శేషాద్రి, సీఎంవో అధికారులు మాణిక్ రాజ్, చంద్రశేఖర్ రెడ్డి, షానవాజ్ ఖాసిం, మౌలిక వసతుల సలహాదారు శ్రీనివాసరాజు, ఎన్ హెచ్ఏఐ ప్రాంతీయ అధికారి రజాక్, పీసీసీఎఫ్ డోబ్రియల్, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందన, జాయింట్ సెక్రటరీ హరీష్, మెదక్, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, నిజామాబాద్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగుతుందా?

-కేంద్రమంత్రి పర్యటన ఉద్దేశం

టి మీడియా, జులై 10,విశాఖపట్నం:మూడు సంవత్సరాలకు పైగా పోరాటం చేస్తున్న కార్మికులతో పాటు.. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని నినదించిన ఆంధ్రప్రదేశ్ అభిమానులందరికీ సంతోషం కలిగించే వార్త రాబోతోందా? విశాఖ స్టీల్ ప్లాంట్‌ని ప్రైవేట్ పెట్టుబడుల నుంచి కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించబోతుందా? కేంద్ర ఉక్కు మంత్రి హెచ్ డి కుమారస్వామి నేడు, రేపు విశాఖ పర్యటన అందుకోసమేనా? పూర్తిస్థాయి ఉత్పత్తికి అవసరమైన వర్కింగ్ క్యాపిటల్ ఇవ్వడంతో పాటు రాష్ట్ర భారతీయ జనతా పార్టీ చేసిన సెయిల్‌లో విలీనం ప్రతిపాదన చర్చకు రాబోతోందా? ఒక పర్యటన 100 సమాధానాల కోసం ఎదురుచూస్తోంది.

నేడు విశాఖకు కేంద్ర స్టీల్ మినిస్టర్ హెచ్ డీ కుమారస్వామి రాబోతున్నారు. స్టీల్ ప్లాంట్?లోనే బస చేయబోతున్నారు. రేపు ఉన్నతాధికారులు, కార్మిక సంఘాలతో సమావేశం కాబోతున్నారు. పూర్తి స్థాయి ఉత్పత్తికి వర్కింగ్ క్యాపిటల్ లేక నష్టాల ఊబిలో ఉన్న స్టీల్ ప్లాంట్?ను సెయిల్?లో విలీనం చేయాలని విజ్ఞప్తి చేశారు ఏపీ ఎంపీలు. ఇటీవల రాష్ట్ర బీజేపీ ఎంపీలు కుమార స్వామికి విజ్ఞప్తి చేసిన మేరకే కేంద్ర మంత్రి పర్యటన

సాగుతోందా?

నిర్వహణా నిధులు లేక తగ్గిన ఉత్పత్తి..

మూడేళ్ల క్రితం పెట్టుబడుల ఉపసంహరణ పేరుతో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు కేంద్రం నిర్ణయం తీసుకోవడం అందరినీ ఆందోళనకు గురి చేసింది. ఉద్యోగులు అప్పటినుంచీ వివిధ రూపాల్లో నిరసన తెలియజేస్తున్నారు. గత మూడేళ్లుగా నిర్వహణా నిధులు లేక 60 శాతం ఉత్పత్తే వస్తోంది. తగినంత వర్కింగ్ క్యాపిటల్ లేక రూ. 20 వేల కోట్ల విలువైన మెషినరీ నిరుపయోగంగా ఉంది. 2022 నుంచి ఒక బ్లాస్ట్ఫర్నేస్-3 ఆపేయడంతో రెండున్నర మిలియన్ టన్నుల ఉత్పత్తి నిలిచిపోయింది. వైజాగ్ స్టీల్స్?కే చెందిన రాయబరేలి ఫోర్జ్ వీల్ ప్లాంటును రూ.2వేల కోట్లకు అమ్మినా అవి ఎందుకూ ఉపయోగపడలేదు. విశాఖలో ప్లాంట్?కు ఉన్న విలువైన 25 ఎకరాల స్థలాలను ప్లాట్లుగా వేసి అమ్మకానికి పెట్టారు. వీటిపై కోర్టులో స్టే ఉంది. కానీ తాజాగా చెన్నై, హైదరాబాద్?ని స్టీల్ స్టాక్ పాయింట్లతో పాటు, వివిధ నగరాల్లోని కార్యాలయ భవనాలను 500 కోట్లకు అమ్మేందుకు ప్రతిపాదించారు. ఈ దశలో మోడీ 3.0 ప్రభుత్వం తాజా రాజకీయ పరిస్థితుల్లో ఎలాంటి నిర్ణయం తీసుకోనుందో చూడాలి.

ఆశల పల్లకిలో..

విశాఖ స్టీల్ భవిష్యత్తుపై సరికొత్త ఆశలు చిగురిస్తునాయి. మూడు సంవత్సరాలకు పైగా ఉద్యోగుల ఆందోళన, జీతాలు సక్రమంగా ఇవ్వలేని పరిస్థితి, మేయింటనన్స్ కోసం ఆస్తులు అమ్ముకోవాల్సిన దుస్థితిలో ఉన్న ఉక్కు ప్లాంట్?కి కేంద్ర స్టీల్ మంత్రి కుమారస్వామి ఈ సాయంత్రం వస్తున్నారు. ఉన్నతాధికారులు, రేపు కార్మిక నేతలతో సమావేశం కానున్నారు. కేంద్ర మంత్రి హోదాలో వస్తున్న నేపథ్యంలో మంత్రి ఏం చెబుతారు? సెయిల్లో విలీన ప్రతిపాదనపై ఎలా స్పందిస్తారనేది చాలా ఆసక్తిగా మారింది.

తెలంగాణ కొత్త డీజీపీగా జితేందర్.

-ప్రస్తుత డీజీపీ రవిగుప్తా హెూంశాఖ కార్యదర్శిగా బదిలీ

టి మీడియా, జూలై 10, హైదరాబాద్:సీనియర్ ఐపీఎస్ అధికారి, హెూం శాఖ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ జితేందర్ తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా నియమితులయ్యారు. ఆయనకు డీజీపీ (హెచ్ఓపీఎఫ్) పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత డీజీపీ రవి గుప్తా హెూంశాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బదిలీ చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నూతనంగా నియమితులైన డీజీపీ సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమై బాధ్యతలు స్వీకరించారు.పంజాబ్‌లోని జలంధర్‌లో రైతు కుటుంబంలో జన్మించిన జితేందర్ 1992 బ్యాచ్ %ఖూ% అధికారి. పాకిస్థాన్‌కు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫిరోజ్‌పూర్ (పంజాబ్)లో వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. ఢిల్లీకి వెళ్లి జేఎన్‌యూ నుంచి పట్టభద్రులయ్యారు. ఆంధ్రప్రదేశ్ కేడర్‌లో పనిచేశారు. తొలుత బెల్లంపల్లి ఏఎస్పీగా పనిచేసిన అనంతరం నిర్మల్‌లో ఎస్పీగా విధులు నిర్వహించారు. అనంతరం అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లోని మహబూబ్ నగర్, గుంటూరు జిల్లాల ఎస్పీగా పనిచేశారు. డీఐజీగా పదోన్నతి పొంది విశాఖపట్నం రేంజ్‌లో బాధ్యతలు నిర్వర్తించిన ఆయన తెలంగాణ ఉద్యమ సమయంలో వరంగల్ రేంజ్ డీఐజీగా కొనసాగారు.ఆంధ్రప్రదేశ్ సీఐడీ, విచారణ కమిషన్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో పనిచేసిన తర్వాత హైదరాబాద్ కమిషనరేట్‌లో ట్రాఫిక్ అదనపు కమిషనర్‌గా నియమితులయ్యారు. ఆ తర్వాత తెలంగాణ లా అండ్ ఆర్డర్ డిపార్ట్‌మెంట్ అడిషనల్ డీజీపీగా, జైళ్ల శాఖ డీజీగా పనిచేశారు. ప్రస్తుతం హెూం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న ఆయన 2025 సెప్టెంబర్‌లో పదవీ విరమణ చేయనున్నారు. అదనపు డీజీపీగా తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమీ డైరెక్టర్‌గా విశిష్ట సేవకు రాష్ట్రపతి అవార్డును అందుకున్నారు.

బీజేపీపై సోరెన్ ప్రతీకారం..

-అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి గెలుపే లక్ష్యంగా వ్యూహం

టి మీడియా, జులై 10,జార్ఖండ్ :ముఖ్యమంత్రిగా తిరిగి పగ్గాలు చేపట్టిన హేమంత్ సోరెన్ భారతీయ జనతా పార్టీ పై పగ తీర్చుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఈ ఏడాది చివర్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కమలదళాన్ని మట్టి కరిపించడమే అసలైన ప్రతీకారంగా భావిస్తున్నారు. ఐదు నెలలకు పైగా జైలు జీవితాన్ని రుచి చూపించిన కాషాయదళానికి ఓటమి రుచి చూపించాలని తహతహలాడుతున్నారు. ఈ క్రమంలో ఎదురయ్యే సవాళ్లను ధీటుగా ఎదుర్కొనేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. వ్యూహప్రతివ్యూహాల్లో అపర చాణక్యులుగా పేరుగాంచిన మోదీ-షా ద్వయాన్ని సోరెన్ ఎంత మేర ఎదుర్కొంటారన్నది ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆసక్తి రేకెత్తిస్తోంది. రాజకీయ ప్రత్యర్థిపై యుద్ధానికి సన్నద్ధమయ్యే ముందు ఆయనకు ఇంటి పోరును అధిగమించడమే ఒక సవాలుగా మారింది.

పక్కలో బల్లెం!

భూ అక్రమాల కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ అరెస్టు చేసిన నేపథ్యంలో సోరెన్ ఈ ఏడాది ఫిబ్రవరి 2న తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. తాజాగా సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో విడుదలైన సోరెన్, జులై 4న మళ్లీ జార్ఖండ్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఈ మధ్యకాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన చంపై సోరెన్, హేమంత్ సోరెన్ విడుదలైన తర్వాత అంత త్వరగా తన పదవిని అప్పగించేందుకు ఒప్పుకోలేదు. తనకు కనీసం డిప్యూటీ సీఎం పదవైనా ఇవ్వాలంటూ గట్టిగా పట్టుబట్టారు. చివరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు రాష్ట్రీయ జనతా దళ్ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ జోక్యంతో పరిస్థితి సద్దుమణిగింది. మొత్తానికి చంపై సోరన్‌కు కొత్త మంత్రివర్గంలో కీలకమైన జల వనరుల శాఖతో పాటు ఉన్నత, సాంకేతిక విద్యాశాఖలు దక్కాయి. అలా చివరకు పార్టీ చీలిక ముప్పు తలెత్తకుండా నివారించగలిగారు. కానీ ఏ కాస్త అవకాశం చిక్కినా.. పార్టీలను చీల్చి, అధికార పగ్గాలు చేపట్టడంలో సిద్ధహస్తులైన కమలనాథులు, చంపై సోరెన్‌ను ఆయుధంగా ఉపయోగించుకునే అవకాశం లేకపోలేదు. గిరిజన - ఆదివాసీ నేతల్లో సీనియర్ నేతైన చంపై సోరెన్, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కు పక్కలో బల్లెం

అనడంలో అతిశయోక్తి లేదు.

మరి కొద్ది నెలల్లోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అప్పటి వరకు ముఖ్యమంత్రిగా చంపై సోరెన్‌ను కొనసాగించాలని తొలుత భావించారు. అయితే జార?ండ్ ముక్తి మోర్చా నాయకత్వంలో అధిక భాగం ఈ ప్రతిపాదనపై విముఖత వ్యక్తం చేశారు. చంపై సమర్థుడైన నేతగా, పాలకుడిగా పేరు తెచ్చుకున్నప్పటికీ, హేమంత్ సోరెన్ తరహాలో ప్రజల్లో ఆదరణ, కరిష్మా లేవని వారి అభిప్రాయం. ఆయన నాయకత్వంలో ఎన్నికలను ఎదుర్కొంటే గెలుపు కష్టం అని అధినేతకు సూచించారు. అందుకే కొద్ది నెలలే గడువు మిగిలినప్పటికీ.. మళ్లీ సీఎంగా హేమంత్ సోరెన్ పగ్గాలు చేపట్టారు. మొత్తం 81 మంది సభ్యుల సంఖ్యాబలం ఉన్న జార?ండ్ అసెంబ్లీలో.. ప్రస్తుతం 76 మంది ఎమ్మెల్యేలు ఉండగా.. 45 మంది మద్దతుతో సోరెన్ తన బలాన్ని నిరూపించుకున్నారు.

ప్రాంతీయ, సామాజిక సమీకరణాలతో కేబినెట్

ముఖ్యమంత్రి సహా మొత్తం 12 మందితో కూడిన జార్ఖండ్ మంత్రివర్గంలో ప్రాంతీయ, సామాజిక సమీకరణాలను బేరీజు వేసుకుని చోటు కల్పించారు. మంత్రివర్గంలో గిరిజన-ఆదివాసీ (ఎస్టీ)లు 5 గురు ఉండగా, ముగ్గురు వెనుకబడి తరగతులు (ఓబీసీ)కు చెందినవారు, ఇద్దరు ముస్లిం మైనారిటీ వర్గానికి చెందినవారు, ఒక దళిత వర్గం నేత, ఒకరు అగ్రవర్ణానికి చెందిన నేత ఉన్నారు. జార్ఖండ్ రాష్ట్ర జనాభాలో ఎస్టీలు 27 శాతం, ఓబీసీలు 45 శాతం ఉన్నారు. ఈ రెండు వర్గాలు కలిపి అత్యధికంగా 71 శాతం ఉండగా, ముస్లిం జనాభా 16 శాతం, దళితులు 10 శాతం వరకు ఉన్నారు. అత్యధిక జనాభా కల్గిన ఎస్టీ, ఓబీసీ వర్గాల నుంచి 8 మందికి కేబినెట్‌లో చోటు కల్పించారు. సామాజికంగా ఇలా ఉంటే, ప్రాంతాలవారీగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు ప్రాతినిధ్యం దక్కేలా సోరెన్ జాగ్రత్తలు తీసుకున్నారు. పాలము, కోలాన్, ఉత్తర - దక్షిణ చోటానాగ్‌పూర్, సంతాల్ పరగణ ప్రాంతాల నుంచి సమంగా ప్రాతినిధ్యం ఉండేలా కేబినెట్ కూర్పు జరిగింది.మిత్రపక్షాల నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన దీపికా పాండే, ఇర్ఫాన్ అన్సారీ ఉండగా, ఆర్జేడీ ఎమ్మెల్యే సత్యానంద్ భోక్తాకు హేమంత్ మంత్రివర్గంలో చోటు లభించింది.

సోదరుడికి దక్కని చోటు

ఎన్నికలు జరిగే వరకు కొనసాగనున్న ఈ మంత్రివర్గంలో హేమంత్ సోరెన్ తన సోదరుడు బసంత్ సోరెన్‌ను దూరం పెట్టారు. దుమ్కా ఎమ్మెల్యేగా ఉన్న బసంత్ సోరెన్‌కు అవకాశం కల్పిస్తారని ఊహాగానాలు చెలరేగినప్పటికీ.. కుటుంబ, వారసత్వ రాజకీయాల పేరుతో బీజేపీ నేతలకు విమర్శించే అవకాశం కల్పించినట్టవుతుందని హేమంత్ భావించారు. మరోవైపు చంపై సోరెన్‌ను సీఎం పదవి నుంచి గద్దె దించి, తన సొంత సోదరుడు బసంత్‌ను మంత్రివర్గంలోకి తీసుకుంటే కుటుంబానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారన్న తప్పుడు సంకేతాలు పార్టీ శ్రేణుల్లోకి, ప్రజల్లోకి వెళ్తాయని కూడా హేమంత్ ఆలోచించినట్టు కనిపిస్తోంది. హేమంత్ వదిన సీతా సోరెన్ మాదిరిగా కాకుండా (చనిపోయిన హేమంత్ సోదరుడు దుర్గా సోరెన్ భార్య) మంత్రి పదవి దక్కకపోయినా సరే బసంత్ మాత్రం పార్టీతో పాటు, సోదరుడు హేమంత్ పట్ల విధేయతను కొనసాగిస్తున్నారు. హేమంత్ సోరెన్ సీఎం పదవికి రాజీనామా చేసినప్పుడు ముఖ్యమంత్రి పీఠాన్ని తనకే అప్పగిస్తారని ఆశించిన సీతా సోరెన్, అది దక్కకపోవడంతో సరిగ్గా లోక్‌సభ ఎన్నికలకు ముందు జేఏఎం వీడి బీజేపీలో చేరారు. బసంత్ 2020లో జరిగిన ఉపఎన్నికల్లో తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హేమంత్ సోరెన్ పోటీ చేసిన రెండు నియోజకవర్గాలు దుమ్కా, బర్హాత్ నుంచి గెలుపొందారు. రెండింట్లో దుమ్కాను వదులుకోగా, అక్కణ్ణుంచి సోదరుడు బసంత్‌ను బరిలోకి దించి గెలిపించుకున్నారు. గత ఐదేళ్లుగా కాంగ్రెస్, ఆర్జేడీతో కూడిన సంకీర్ణ ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. ఈసారి కూడా ఇండి కూటమిగా ఎన్నికల రణరంగంలో బీజేపీ నేతృత్వంలోని కూటమిను ఎదుర్కోనున్నారు. తమకు అనుకూలంగా ఉన్న రాజకీయ పార్టీల నేతలను వదిలి, ప్రత్యర్థులుగా ఉన్నవారిపైనే సీబీఐ, ఈడీ, ఐటీ వంటి దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తున్న బీజేపీని జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించి గుణపాఠం నేర్పాలని హేమంత్ సోరెన్ వ్యూహాలు రచిస్తున్నారు.

నిరసన బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన ఆర్టీసీ కార్మికులు

టీ మీడియా, జులై 10, వనపర్తి బ్యూరో : వనపర్తి డిపో ఆర్టీసీ కార్మికులు కార్మిక వ్యతిరేక స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం తమ న్యాయమైన కోరికలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ నిరసన బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైనారు.

ఆర్టీసీలు కార్మికుల డిమాండ్లు

కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి. ప్రభుత్వ రంగ ప్రైవేటీకరణను ఆపాలి. నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్లను రద్దు చేయాలి. కనీస వేతనం ంూ.26,000/-లం ఇవ్వాలి.ఎం.వి.యాక్ట్ - 2019లో సవరణలు చేయాలి. ఆర్టీసి లకు రాజ్యాంగం కల్పించిన రక్షణను కొనసాగించాలి. పీఎఫ , ఈపీఎస్, ఈడిఎల్ఐఎస్ లకు యాజమాన్యాలు డబ్బులు చెల్లించకపోతే విధించే ఫెనాల్టీలను 1%నికి తగ్గించిన గెజిట్ను రద్దు చేయాలి. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి హయ్యర్ పెన్షన్ను చెల్లించాలి. దామాషా పద్ధతి పేరుతో పెన్షన్ కుదింపు చర్యలు విడనాడాలి. 2014లో హయ్యర్ పెన్షన్ రిజెక్టు చేయబడ్డ 7373 మందికి న్యాయం చేయాలి.అన్ని రూట్లు సర్వే చేసి రన్నింగ్ టైమ్ నిర్ణయించాలి. మహాలక్ష్మి పథకం వల్ల నెలకు ఆర్టీసి కోల్పోతున్న ఆదాయం 450 కోట్లు ప్రభుత్వం ప్రతి నెలా చెల్లించాలి. కొత్త బస్సు కొనాలి. అందుకు అవసరమైన నిధులు ప్రభుత్వం ఇవ్వాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. మహాలక్ష్మి పథకం వల్ల ఉత్పన్నమైన సమస్యలు పరిష్కరించాలి. టిమ్స్ అవసరమైన మార్పులు చేయాలి లేదా కొత్త టీమ్స్ ఇవ్వాలి. సిసిఎస్ పాలకమండలి కోసం ఎన్నికలు నిర్వహించేందుకు ఆర్టీసి సహకరించాలి. భారత న్యాయ సంహిత సెక్షన్- 102ను రద్దు చేసి డ్రైవర్లకు రక్షణ కల్పించాలి. రాష్ట్ర వార్షిక బడ్జెట్లో ఆర్టీసికి 2% నిధులు కేటాయించి, ప్రతి నెలా విడుదల చేయాలి. సర్వీసులో వుండి చనిపోయిన కుటుంబాలకు చెల్లించాల్సిన ఈడిఎల్ఐఎస్ డబ్బులు వెంటనే చెల్లించాలి. సర్వీసు నుండి రిటైరైన / విఆర్ఎస్ తీసుకున్న / మెడికల్ అన్ఫిట్ అయిన వారికి చెల్లించాల్సిన డబ్బులు వెంటనే చెల్లించాలి. కార్మిక సంఘాలపై వున్న ఆంక్షలు ఎత్తివేయాలి. ఆర్టీసిలో శాంక్షన్ పోస్టులలో వున్న ఖాళీలను భర్తీ చేయాలి. అవసరమైన మేరకు డ్రైవర్, కండక్టర్ పోస్టులు భర్తీ చేయాలి. బ్రెడ్ విన్నర్ స్కీంలో రిక్రూట్ అయిన వారిని రెగ్యులర్ చేయాలి. భవిష్యత్లో రెగ్యులర్ ప్రాతిపదికన నియమించాలి కోరారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ప్రచార కార్యదర్శి ఏ క్రాంతికుమార్, వనపర్తి డిపో ఎస్డబ్ల్యూఎఫ్ కార్యదర్శి ఏ కృష్ణయ్య, అధ్యక్షులు జె.వి.స్వామి, రీజినల్ నాయకులు ఎండి ఖయ్యూం, సహాయ కార్యదర్శి గోవర్ధన్, కే శ్రీనివాసులు తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

అరవింద్ కేజ్రీవాల్ కింగ్‌పిన్

-ఆమ్ ఆద్మీ పార్టీ కూడా నిందితులు

-లిక్కర్ పాలసీ స్కామ్‌లో ఈడీ చార్జ్‌షీట్

టీ మీడియా, జులై 10,ఢిల్లీ :లిక్కర్ పాలసీలో కుంభకోణం జరిగినట్లు ఆరోపణలపై రూస్ అవెన్యూ కోర్టులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తోపాటు ఆయన ఆమ్ ఆద్మీ పార్టీని కూడా ఈడీ చార్జ్ షీట్‌లో నిందితులుగా చేసింది. ఈ కుంభకోణంలో అరవింద్ కేజ్రీవాల్‌ను కింగ్‌పిన్‌గా, కుట్రదారుడిగా ఈడీ అభివర్ణించింది. ఇదొక్కటే కాదు, గోవా ఎన్నికల్లో లంచం సొమ్మును వినియోగించినట్లు తమకు తెలిసిందని ఈడీ పేర్కొంది.అరవింద్ కేజ్రీవాల్, నిందితుడు వినోద్ చౌహాన్ మధ్య వాట్సాప్ చాటింగ్ వివరాలను చార్జ్ షీట్‌లో చేర్చారు ఈడీ అధికారులు. గోవా ఎన్నికల కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పీఏ వినోద్ ద్వారా ఆమ్ ఆద్మీ పార్టీకి రూ.25.5 కోట్లు పంపినట్లు ఆరోపణలు వచ్చాయి. అరవింద్ కేజ్రీవాల్‌తో వినోద్ చౌహాన్‌కు సత్సంబంధాలు ఉన్నాయని చాట్‌లో తేలిందని ఈడీ పేర్కొంది.మంగళవారం, కోర్టు ఈడీ ఛార్జ్ షీట్‌ను పరిగణనలోకి తీసుకుంది. జూలై 12న కోర్టు ముందు హాజరు కావాలని కేజ్రీవాల్‌కు సమన్లు ??పంపింది. మద్యం పాలసీ కేసులో మనీలాండరింగ్‌పై దర్యాప్తు చేస్తున్న ఈడీ మార్చి 21న అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేసింది. ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నాడు. జూలై 12న కేజ్రీవాల్‌ను వ్యక్తిగతంగా హాజరుపరచాలని కోర్టు ఆయనకు ఆదేశాలు జారీ చేసింది.ఛార్జ్ షీట్‌లో ఈడీ క్రైమ్ ప్రొసీడ్‌ను కూడా ప్రస్తావించింది. నిందితుడు వినోద్ చౌహాన్ మొబైల్ నుండి హవాలా నోట్ నంబర్ అనేక స్క్రీన్ షాట్‌లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంది. వీటిని గతంలో ఆదాయపు పన్ను కూడా స్వాధీనం చేసుకుంది. ఢిల్లీ నుంచి గోవాకు హవాలా ద్వారా వినోద్ చౌహాన్ అక్రమ సొమ్మును ఎలా బదిలీ చేస్తున్నాడో ఈ స్క్రీన్ షాట్లు కోర్టు ముందు ఉంచింది ఈడీ. ఈ డబ్బును ఆమ్ ఆద్మీ పార్టీ గోవా ఎన్నికల్లో ఉపయోగించినట్లు, హవాలా ద్వారా గోవాకు చేరిన డబ్బును అక్కడే ఉన్న చన్‌ప్రీత్ సింగ్ మేనేజ్ చేసినట్లు ఈ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది.ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ బెయిల్‌కు వ్యతిరేకంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన పిటిషన్‌ను జూలై 15న విచారణకు ఢిల్లీ హైకోర్టు జాబితా చేసింది. ఈ కేసులో కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేస్తూ దిగువ కోర్టు జూన్ 20న ఇచ్చిన ఉత్తర్వులపై హైకోర్టు గతంలో స్టే విధించింది. ఈ పిటిషన్‌ను విచారించాల్సిన జస్టిస్ నీనా బన్సాల్ కృష్ణ, మంగళవారం రాత్రి 11 గంటలకు కేజ్రీవాల్ ఇచ్చిన సమాధానం కాపీని దర్యాప్తు సంస్థకు అందింది. ఈడీ తన సమాధానం దాఖలు చేయడానికి కొంత సమయం కావాలని ఈడీ తరపు న్యాయవాది తెలియజేశారు.

అమెరికాలో ఉద్యోగాల పేరిట అమానవీయం..

-నలుగురు తెలుగోళ్లు అరెస్టు!

టీ మీడియా, జులై 10,వాషింగ్టన్: అమెరికాలో నలుగురు తెలుగు వాల్లను పోలీసులు అరెస్ట్ చేశారు. టెక్సాస్‌లో మానవ అక్రమ రవాణా రాకెట్‌ను నడుపుతున్నట్లు గుర్తించిన పోలీసులు ఈ మేరకు అరెస్ట్ చేశారు. నకిలీ కంపెనీలు ప్రారంభించి బలవంతంగా 100 మందికిపైగా వర్కర్లతో పనిచేయిస్తున్నట్లు విచారణలో తేలింది. బాధితుల్లో సగానికి పైగా భారతీయులే ఉండటం విశేషం. అరెస్టైన నలుగురూ తెలంగాణలోని నల్లగొండ జిల్లా కనగల్ మండలానికి చెందిన వారిగా పోలీసులు వెల్లడించారు. అమెరికాలోని వివిధ ప్రాంతాల్లో సోదాలు జరపగా ఈ విషయం వెల్లడైందని ప్రిన్స్‌టన్ పోలీస్ డిపార్ట్‌మెంట్ అధికారులు వెల్లడించారు.యూఎస్‌లోని టెక్సాస్‌లో గిన్స్‌బర్గ్ లేన్‌లోని ఓ ఇంట్లో అనుమానాస్పదంగా కార్యకలాపాలు జరుగుతున్నట్లు అక్కడి పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఈ ఏడాది మార్చి 13న సీఐడీ విభాగం సంతోష్ కట్కూరి ఇంట్లో సోదాలు జరపగా.. అక్కడ 15 మంది యువతులతో బలవంతంగా పనులు చేయిస్తున్నట్లు గుర్తించారు. దీంతో వారి నుంచి ల్యాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్లు, ప్రింటర్లు సహా పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ దందాలో ఓ మహిళతో సహా నలుగురు భారతీయ అమెరికన్లపై కేసులు నమోదయ్యాయి. పోలీసుల తనిఖీలో 15 మంది మహిళలను బాధితులుగా గుర్తించారు. అరెస్టైన వారిని చందన్ దాసిరెడ్డి, ద్వారకా గుండా, సంతోష్ కట్కూరి, అనిల్ మాలేనుగా గుర్తించారు. వీరిని ఈ ఏడాది మార్చిలోనే అరెస్టు చేశారు.వీరిలో సంతోష్ కట్కూరి, అతడి భార్య ద్వారకా గుండాకు చెందిన పలు షెల్ కంపెనీలలో బాధితులతో బలవంతంగా పనిచేయిస్తున్నారు. ప్రిన్స్‌టన్‌లోని కొలిన్ కౌంటీ సమీపాన గిన్స్‌బర్గ్ లేన్‌లోని సంతోష్ ఇంటిలో 15 మంది యువతులు నేలపై పడుకుని అధికారులకు కనిపించారు. ఆ ఇంట్లోలోని ఒక గదిలో ఏవిధమైన ఫర్నిచర్ లేకుండా కేవలం కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రాకిక్ పరికరాలు, దుప్పట్లు, పెద్ద సంఖ్యలో సూట్ కేస్‌లు ఉన్నట్లు గమనించి ఓ పెస్ట్ కంపెనీకి చెందిన ఓ ఉద్యోగి స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. స్థానిక పోలీసుల దర్యాప్తులో ప్రిన్స్‌టన్, మెలిసా, మెకెన్నీ ప్రాంతాల్లోనూ బాధితులను గుర్తించారు. డాలస్ కేంద్రంగా భారత ఓ ఏజెన్సీకి చెందిన నలుగురు వ్యక్తులు తమతో బలవంతంగా పని చేయించుకుంటున్నారని బాధితులు వెల్లడించారు.

ఘనంగా జాతీయ మత్స్య కార్మికుల దినోత్సవం

ఫిషరీస్ చైర్మన్ నందిమల్ల యాదయ్య ఆధ్వర్యంలో చేపల రైతులకు సన్మానం

టీ మీడియా, జులై 10, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చేపల పెంపకం దారులకు వనపర్తి జిల్లా ఫిషరీస్ చైర్మన్ నందిమల్ల యాదయ్య ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. నందిమల్ల యాదయ్య మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఏ రాష్ట్రానికి వెళ్ళినా మత్స కార్మికుల గురించే మొదటగా ప్రస్తావన తీసుకోవడం జరుగుతుంది.చిన్నారెడ్డి అప్పటి మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డిని అడిగి జలయజ్ఞంలో భాగంగా వనపర్తి కి నీటి ప్రాజెక్టులను తీసుకువచ్చి 80 శాతం పూర్తి చేసిన ఘనత చిన్నారెడ్డి ది.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్పొరేషన్ లో ముదిరాజు సోదరులకు మత్స్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. అందుకు ధన్యవాదాలు తెలుపుతూ మా మత్స్య కార్మిక సోదరులకు రావాల్సిన నిధులను చిన్నారెడ్డి గారి సహకారంతో మత్స కార్పొరేషన్ ద్వారా అడిగి తెచ్చుకోవడం జరుగుతుంది తెలియచేసారు.బి కృష్ణ మాట్లాడుతూ చేపల రైతులు చెరువులలో మట్టిని తీసేయడం వల్ల గుంతలు ఏర్పడి ప్రమాదాలకు గురవుతున్నారు. గుంతలను మట్టితో పూడ్చాలని,చేపల రైతులకు రావాల్సిన నిధులను తీసుకురావాల్సిన బాధ్యత మా కాంగ్రెస్ నాయకుల పైన ఉందని తెలియజేశారు.

కోట్ల రవి మాట్లాడుతూ అప్పటి మాజీ ముఖ్యమంత్రి వైస్ రాజశేఖర్ రెడ్డి గారు ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ ఏ లకు మార్చడం జరిగింది తరువాత మళ్ళీ బీసీ డీలోకి చేర్చడం జరిగింది. దానిని తిరిగి బీసీ ఏ లోకి చేర్చాలని అందుకు ముదిరాజ్ సంఘం సోదరులు ప్రయత్నం చేయాలని తెలియజేశారు.

చిన్నారెడ్డి అప్పటి మాజీ ముఖ్యమంత్రి వైస్ రాజశేఖర్ రెడ్డి సహకారంతో నీటి ప్రాజెక్టులను వనపర్తికి తీసుకురావడం ద్వారా చెరువులు నిండి అందులో చేపలు పెంచుకొని మత్స కార్మికులు మెరుగైన జీవనం కొనసాగించడం లో ఉపయోగపడిందని తెలియజేశారు.ఇతర కాంగ్రెస్ నాయకులు ముదిరాజ్ ల వాళ్లకు రావాల్సిన సంక్షేమ పథకాల పైన మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా మత్స్య సంఘం జిల్లా అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి, సభ్యులు బోలె మార్నింగ్ కృష్ణయ్య ముందకోటి లక్ష్మయ్య రంగస్వామి నాగేంద్రం కురుమయ్య పోషన్న రామస్వామి ఆంజనేయులు రంగం శ్రీను రవి బాలరాజు మన్యం బిసన్న బాలయ్య చెన్నయ్య శ్రీనివాసులు బాలస్వామి కురుమూర్తి పాల్గొన్నారు.కాంగ్రెస్ నాయకులు కోట్ల రవి,కమ్మర్ మాయా, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి.కృష్ణ,చీర్ల జనార్ధన్,చెన్నా రాములు రాగి వేణు,కోళ్ల వెంకటేష్, బాబా,జానంపేట నాగరాజు,అబ్దుల్లా ,గడ్డం వినోద్, సిరివాటి సురేష్,రాంజీ నాయక్, గోవర్ధన్,నందిమల్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చెడు వ్యసనాలకు మత్తు పదర్థాలకు బానిస కావద్దు

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

టీ మీడియా జులై 10 వెల్గటూర్: కుమ్మరి పల్లి మోడల్ స్కూల్ లొ జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు డిఎస్పి రఘు చందర్ సూచనలతో స్కూల్ విద్యార్థులకు మత్తు పదార్థాలు వాటి వల్ల జరిగే నష్టాల పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సి ఐ రాం నర్సింహారెడ్డి, ఎస్ ఐ రాపల్లి ఉమసాగర్, మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కష్టపడి చదివి వారి వారి లక్ష్యాలను చేరుకోవాలి కానీ బంగారు భవిష్యత్ ను పాడు చేసుకోవద్దు అని విద్యార్థులు చెడు వ్యసనాలకు మత్తుపదార్థాలకు బానిసలు కాకుండా బాగా చదువుకొని తల్లిదండ్రులకు వారు చదువుతున్న కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధర్మపురి సిఐ రామ్ నర్సింహారెడ్డి, వెల్గటూర్ ఎస్ ఐ ఉమసాగర్ పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు

స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

టీ మీడియా, జులై 10, గోదావరిఖని ప్రతినిధి: భాజపా ప్రతి కార్యకర్త స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని రామగుండం నియోజకవర్గం లోని బూత్ అభినందన సభ కార్యక్రమంలో జాతీయ ఎస్సీ మోర్చా కార్యదర్శి ఎస్ కుమార్ అన్నారు. బుధవారం భాజపా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి కార్యకర్తలు సిద్ధం కావాలని, రాబోయే కాలంలో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చందుపట్ల సునీల్ రెడ్డి, రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి, పార్లమెంట్ కన్వీనర్ వెంకటేష్ గౌడ్, కన్వీనర్ లక్ష్మణ్, మాజీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పిడుగు కృష్ణ, జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, మిట్టపల్లి సతీష్ ,రమేష్ ,స్వామి, శ్రీను, విశ్వనాథ్, వీరేశం, రవి ,వాసు, ఉపేందర్, శ్రీనాథ్, సురేష్ భూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి-పెద్దమందడి రోడ్డుకు మహర్దశ

టీ మీడియా, జులై 10, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా పెద్దమందడి మండల కేంద్రానికి బీటీ రోడ్డు నిర్మాణానికి 40 కోట్లు మంజూరైనట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు, గ్రామాలకు సంబంధించిన రహదారులన్నింటిని బలోపేతం చేసేందుకు రూ.148 కోట్లు అవసరం ఉన్నట్లు ప్రణాళికలు రూపొందించి వాటి నిర్మాణానికి సంబంధించిన నిధులు మంజూరు చేయాలంటూ బుధవారం ఎమ్మెల్యే రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కోరుతూ ప్రపోజల్స్ ను అందజేశారు.అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి మొదటి విడతగా రాజనగరం నుంచి పెద్దమందడి మండల కేంద్రం వరకు రోడ్డు నిర్మాణానికి సంబంధించి రూ. 40 కోట్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దీంతో ఏళ్ల తరబడి రోడ్డు సమస్యతో సతమతం అవుతున్న మండల ప్రజలకు రహదారి ఇబ్బందులు తప్పనున్నాయని ఆయన పేర్కొన్నారు.

బిపిసిఎల్ ప్రతినిధులతో చంద్రబాబు భేటి

-రాష్ట్రంలో పెట్రో పరిశ్రమల ఏర్పాటుపై చర్చలు

-ఎపిలో 60 కోట్లతో రిఫైనరీ ఫ్యాక్టరీ

టి మీడియా, జులై 10, అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు తో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (బీపీసీఎల్) ప్రతినిధులు భేటీ అయ్యారు. బీపీసీఎల్ ఛైర్మన్, ఎండీ కృష్ణకుమార్, సంస్థ ప్రతినిధులు ఆయన్ను కలిశారు. రాష్ట్రంలో పెట్రోల్ రిఫైనరీ పరిశ్రమ ఏర్పాటుపై సీఎంతో చర్చించారు. సుమారు రూ.60 వేల కోట్లతో రిఫైనరీ ఏర్పాటు అంశంపై ప్రభుత్వం, బీపీసీఎల్ మధ్య సంప్రదింపులు జరిగినట్లు సమాచారం.ఇటీవల దిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పురితో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. మచిలీపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటుచేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు. ఈ నేపథ్యంలో బీపీసీఎల్ ప్రతినిధులు సీఎంను కలిశారు. ప్రస్తుతం ఈ ఫ్యాక్టరీ ఎక్కడ ఏర్పాటు చేయాలనే అంశం పై చర్చలు జరిపినట్లు సమాచారం .

ఆర్థికశాఖ శ్వేతపత్రంపై సీఎం సమీక్షఆర్థికశాఖపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. త్వరలో శ్వేతపత్రం విడుదల చేయనున్న నేపథ్యంలో రాష్ట్రానికి ఉన్న అప్పులు, ఆదాయాలపై అధికారులను ఆరా తీశారు. ఇప్పటికే అన్ని రకాల అప్పులు కలిపి మొత్తం రూ.14లక్షల కోట్ల వరకు ఉన్నాయని ఆర్థికశాఖ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. పెండింగ్ బిల్లులు ఎంత ఉన్నాయనే అంశంపైనా సీఎం చర్చించినట్లు సమాచారం. ఇప్పటికే దీనిపై శాఖల వారీగా వివరాలు కోరినట్లు అధికారులు తెలిపారు. పూర్తి స్థాయి బడ్జెట్ కాకుండా ఓటాన్ అకౌంట్ ఆర్డినెన్స్ పెట్టాలని ఆర్థిక శాఖ ఈ సందర్భంగా ప్రతిపాదించింది.

ఫోన్ ట్యాపింగ్ బాధితుల పేర్లు వెల్లడించవద్దు

- హైకోర్టు ఆదేశం

టి మీడియా, జూలై 10, హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ విషయంలో సంయమనం పాటించాలని తెలంగాణ హైకోర్టు పోలీసులను ఆదేశించింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం పలు కీలక సూచనలు చేసింది. వ్యక్తిగత జీవితాల్లోకి వెళ్లి అనవసర రాద్ధాంతం చేయొద్దని, జడ్జిలు, వారి కుటుంబ సభ్యుల పేర్లు బహిర్గతం చేయొద్దని స్పష్టం చేసింది. ఫోన్ నంబర్లు, ఫొటోలు బహిర్గతం చేయొద్దని సూచించింది. తదుపరి విచారణను హైకోర్టు ఈనెల 23కి వాయిదా వేసింది.రాజకీయ నేతలతో పాటు జడ్జిల ఫోన్లు ట్యాప్ చేశారని పత్రికల్లో కథనాలు రావడంతో ఫోన్ ట్యాపింగ్ కేసును హైకోర్టు సుమోటోగా స్వీకరించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వం కౌంటరు దాఖలు చేసింది. కేసు విచారణ జరుగుతోందని, నిందితులను అరెస్టు చేసినట్టు కౌంటర్‌లో పేర్కొంది. పలువురు పోలీసు అధికారుల ఫోన్లు సైతం ట్యాపింగ్ చేసినట్టు తెలిపింది. ఈ వ్యవహారంపై బుధవారం మరోసారి హైకోర్టు విచారణ చేపట్టింది.

అక్షరం వర్సెస్ బీజాక్షరం..

-బాసరలో హాట్ టాపిక్..

టి మీడియా, జూలై 10,బాసర :జ్ఞాన సరస్వతి పుణ్యక్షేత్రంలో అక్షరం వర్సెస్ బీజాక్షరం వివాదం తారస్థాయికి చేరింది. బీజాక్షర కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న వేద పాఠశాల నిర్వాహకుడితో తాడోపేడో తేల్చుకునేందుకు బాసర ఆలయ కమిటీ రెడీ అయింది. ఆలయ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా, అక్షరాభ్యాసాలకు పోటీగా వేద పాఠశాల నిర్వాకుడు విద్యానందగిరి కొనసాగిస్తున్న బీజాక్షరాల కార్యక్రమాన్ని వెంటనే నిలిపివేయాలని వార్నింగ్ ఇచ్చింది బాసర అనుష్ఠాన పరిషత్. ఇక బీజాక్షర క్రతువు నిలిపివేయాలంటూ విద్యానందగిరికి ఇవాళ మధ్యాహ్నం 12 గంటల వరకు డెడ్‌లైన్ విధించింది. అనుష్ఠాన పరిషత్ ఇచ్చిన వార్నింగ్‌కి వేద పాఠశాల నిర్వాహకుడు సైతం సై అన్నారు. ఇక ఆలయ నియమాలను ఉల్లంఘిస్తున్న విద్యానందగిరిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఈవో కూడా హెచ్చరించారు. గతంలో వేద పాఠశాల నిర్వహణకు ఇచ్చిన రూ.10 లక్షలు వెనక్కి ఇవ్వాలని ఈవో నోటీసులో పేర్కొన్నారు.బాసరలో పిల్లల చేత బియ్యంలో కానీ, పలకపై కానీ అక్షరాభ్యాసం చేయిస్తారు. ఇది శతాబ్దాల నుంచి ఆనవాయితీగా వస్తోంది. అయితే విద్యానంద గిరి స్వామి మాత్రం, పిల్లలు నాలుకలపై గరికతో బీజాక్షరాలు రాసి, అక్షరాభ్యాసం చేయిస్తుండడంతో ఈ వివాదం మొదలైంది. తాను నిర్వహిస్తున్న బీజాక్షర కార్యక్రమం అమ్మవారి ఆలయంలో నిర్వహించే అక్షరాభ్యాసాలకు పోటీ కాదన్నారు వేద పాఠశాల నిర్వాహకుడు విద్యానంద గిరి. ఇక బాసరలో నిబంధనలకు విరుద్ధంగా పిల్లల నాలుకలపై బీజాక్షరాలు రాస్తున్న విద్యానంద గిరిపై చర్యలకు సిద్ధమయ్యారు ఆలయ ఈవో విజయ రామారావు. ఈ బీజాక్షర కార్యక్రమాన్ని బాసర ఆలయ క్షేత్ర పరిధిలో నిషేధించామన్నారాయన. మొత్తానికి బాసరలో విద్యానందగిరి వర్సెస్ బాసర ఆలయం అన్నట్టుగా పరిస్థితి మారిపోయింది. ఇవాళ మధ్నాహ్నం 12 గంటల తర్వాత ఏం జరగబోతుందనేది ఉత్కంఠగా మారింది.

ఆశా కార్మికుల తహసిల్దార్ కు వినతి

టీ మీడియా,జూలై 10, ఎండపల్లి : మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆదేశాల మేరకు ఆశా కార్మికులు బుధవారం తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఎన్ హెచ్ ఎం స్కీం లో భాగంగా ఆశా వర్కర్లు పని చేస్తున్నారని ఇంటింటికి వెళ్లి పేద ప్రజలకు ఆశ వర్కర్లు సేవలందిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్ఓ దేశంలోని ఆశాలకు గ్లోబల్ లీడర్స్ అని అవార్డు కూడా ఇచ్చిందని ఆశాలను కార్మికులుగా గుర్తించాలని కనీస వేతనం 26.000,రూపాయలు పి ఎఫ్, ఈ ఎస్ ఐ తదితర చట్టబద్ధత సౌకర్యాలు కల్పించాలని 45 వ ఐ ఎల్ సి తీర్మానం చేసింది తెలంగాణ రాష్ట్రంలో ఆశాలకు పిక్సుడు వేతనం 18.000 రూపాయలు నిర్ణయించాలని, రిటైర్మెంట్ తర్వాత పెన్షన్కల్పించాలని ఆశా వర్కర్లు, మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు .ఈ కార్యక్రమంలొ దేవి విమల,దేవి సరస్వతి, నర్మద, రామగిరి స్వప్న, బైరి సుజాత, జ్యోతి, ఏ సరళ, ఎం స్వప్న, సుంచు సుజాత,జె రజిత, పి రాజేశ్వరి, జి ప్రమీల,విజయ, ఎల్ రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్ లేని షో రూమ్ కు జరిమానా

టీ మీడియా, జులై 10, గోదావరిఖని ప్రతినిధి:డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ తీసుకోకుండా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న రెండు వాహన షో రూమ్ లకు రామగుండం నగర పాలక సంస్థ జరిమానా విధించింది. రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదేశాల మేరకు హెల్త్ అసిస్టెంట్ కిరణ్ బుధవారం తనిఖీలు నిర్వహిస్తూ డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లేని ఆదర్శ టి వి ఎస్ షో రూమ్ కు రూ 5000- ఫ్రెండ్స్ రాయల్ ఇ వి బైక్ షో రూమ్ కు రూ.2000-జరిమానా విధించారు. లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తే జరిమానాతో పాటు షాప్ సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

తెలంగాణలో భారీగా ఐపీఎస్‌లు బదిలీ

టి మీడియా, జూలై 10, హైదరాబాద్:తెలంగాణలో మరోసారి భారీగా ఐపీఎస్‌ల బదిలీ అయ్యారు. కొత్త డీజీపీగా జితేందర్ బాధ్యతలు చేపట్టిన కాసేపటికే 15 మంది ఐపీఎస్‌లు ట్రాన్స్‌ఫర్ అయ్యారు. హైదరాబాద్ జోన్ ఐజీగా సత్యనారాయణ, ఏసీబీ డైరెక్టర్‌గా తరుణ్ జోషి తదితరులు వివిధ శాఖలకు బదిలీ అయ్యారు.

బదిలీ అయిన ఐపీఎస్‌లు వీళ్లే

రాచకొండ సీపీగా - సుధీర్ బాబు.గ్రేహౌండ్స్ ఏడీజీగా - స్టీఫెన్ రవీంద్ర.మెదక్ ఎస్పీగా - ఉదయ్ కుమార్ రెడ్డి. ఈస్ట్ జోన్ డీసీపీగా - బాలస్వామి.సౌత్, వెస్ట్ జోన్ డీసీపీగా - చంద్రమోహన్.ఏసీబీ డైరెక్టర్‌గా తరుణ్ జోషీ. వరంగల్ ఐజీ

హుస్సేన్‌ది అక్రమ అరెస్టు

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ
పత్రికా ప్రకటన తేది:10.07.2024

- మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ లేఖ

టి మీడియా, జులై 10, పెద్దపల్లి: సాధారణ జీవితం గడుపుతున్న మహ్మద్ హుస్సేన్‌ది ముమ్మాటికి అక్రమ అరెస్టేనని మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ విడుదల చేసిన లేఖలో తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చింది. గత రెండు నెలలుగా సికాస పునర్నిర్మాణం కొసం మందమర్రి, రామకృష్ణాపూర్ ఏరియాల్లో మావోయిస్టు భావాజాలాన్ని తీసుకెళ్తున్నారని, కరపత్రాలను పంచుతున్నారనే నెపంతో పదేళ్ల క్రితం జైలు నుంచి విడుదలై సాధారణ జీవితం గడుపుతున్న 73 ఏళ్ల వయసు కలిగిన మహ్మద్ హుస్సేన్‌ను మంచిర్యాల పోలీసులు ప్రభుత్వ ఆదేశాలతో కిడ్నాప్ చేసి ఆ తరుత అరెస్టు చూపించారని ఆరోపించింది. ఆర్‌కె- 1 మైన్ రోడ్‌లో పారిపోతుండగా పట్టుకున్నట్లు ఒక కట్టు కథను సృష్టించి హుస్సేన్‌ను అరెస్టు చేసినట్లు తాము భావిస్తున్నట్లు తెలిపింది. 73 ఏళ్ల వృద్ధుడు పారిపోతున్నాడని చెప్పడం, జమ్మికుంటలో పదేళ్లుగా సాధారణ జీవితం గడుపుతున్న హుస్సేన్‌ను మావోయిస్టుగా చిత్రీకరించడం అబద్ధాలతో అల్లిన కట్టు కథగానే అర్థమవుతుందని లేఖలో పేర్కొంది. అలాగే దేశంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పాలకులు ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నాయని, కార్పోరేట్ శక్తులతో ఒప్పందాలు చేసుకుంటున్నాయని మావోయిస్టు పార్టీ ఆరోపించింది. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు, కార్పోరేట్‌కు అప్పగించే కుట్ర జరుగుతుందని తెలిపింది. సీఎం రేవంత్ రెడ్డి గత జనవరిలో స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సులో విదేశీ కార్పోరేట్‌లతో ఎన్నడూ లేని విధంగా రూ. 37,870 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకున్నాడని వివరించింది. సింగరేణి బ్లాక్‌ల అమ్మకం కూడా ఇందులో భాగమే అని, సింగరేణి బ్లాక్‌ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమాలు చేపడుతున్నారని గుర్తు చేసింది. ఉద్యమాలను అణచి వేసేందుకు నాయకత్వం వహిస్తున్న వారిపై మావోయిస్టు ముద్ర వేసి అరెస్టులకు పూనుకుంటున్నారని ఆరోపించింది. ప్రశ్నించే వారిని ప్రభుత్వం దాడులకు పాల్పడుతుందని, నిరుద్యోగ, విద్యార్థుల అరెస్టులు ఇందుకు నిదర్శనంగా చెప్పింది. దండకారణ్యంలోనూ ఆపరేషన్ కగార్ పేరుతో మారణ హోమం సృష్టిస్తున్నారని, దీనికి వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శిస్తున్న పిల్లల దృష్ట్యాలను దొంగచాటున చిత్రీకరించి చిన్నారులను, వారి తల్లిదండ్రులను కిడ్నా చేసి బెదిరింపులకు పాల్పడుతుందని మావోయిస్టు పార్టీ మండిపడింది. సామ్రాజ్య వాదులకు, బడా పెట్టుబడి దారుల ప్రయోజనాలకు కొమ్ము కాస్తన్న రాష్ట్ర ప్రభుత్వం ఫాసిజాన్ని అమలు చేస్తుందని పేర్కొంది. కేంద్రంతో చేతులు కలిపి ఉద్యమకారులను, విప్లవకారులను అణిచి వేసేలా ఆపరేషన్ కగార్‌ను తీవ్రం చేసిందని లేఖలో వివరించింది. మావోయిస్టులను నిర్మూలించేందుకు అదనపు సాయుధ బలగాలు, నిధులు కావాలని, ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ క్యాంపులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కొండవాయి గ్రామంలో, ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామంలో ఏర్పాటు చేయాలని, వామపక్ష తీవ్రవాద జిల్లాలుగా గతంలో ఉండి తొలగించిన మూడు జిల్లాలను సెక్యురిటీ రిలేటెడ్ ఎక్స్‌పెండెచర్- ఎస్ఆర్ఈ స్టేటస్‌ను కొనసాగించాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కోరినట్లు తెలిపింది. దోపిడీ వర్గాల ప్రయోజనాల కోసం పౌర సమాజంపై, ప్రజాస్వామిక హక్కులపై జరుగుతున్న పాశవిక దాడులను ప్రజా స్వామిక వాదులు, పౌర హక్కుల సంఘాలు ప్రజాహిత కోరుతున్న వారంతా అక్రమ అరెస్టులను ఖండించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని మావొయస్టు పార్టీ లేఖలో కోరింది.

గోరంత అనుమతితో కొండంతా తవ్వకాలు

ఎ నామమాత్రపు బిల్లులతో ప్రభుత్వ ఆదాయానికి గండి

టీ మీడియా, జులై 10, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లాలో మట్టి మాఫియా అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. జిల్లా నలుమూలలలో ఉన్న పర్యావరణం దెబ్బతినేలా గుట్టలను కేకు ముక్కల వలె తవ్వుతూ సొమ్ము చేసుకుంటున్నారు. మట్టి మాఫియా అక్రమాలతో జిల్లాల్లో ఉన్న గుట్టలు కరిగిపోతున్నాయి. నిబంధనలలోని లోపాలను అస్త్రాలుగా వాడుకుని అడ్డదారులలో అక్రమాలకు పాల్పడుతున్న మాఫియా. పంటకు పనికిరాని పట్ట కలిగిన భూమి నుండి కొంత మొత్తానికి అనుమతిని పొంది ప్రభుత్వ స్థలాలలో అడ్డు అదుపు లేకుండా యదేచ్ఛగా మట్టి తరలింపు చేస్తున్నారు. ఒకటి రెండు బిల్లులతోనే ఉదయం నుండి రాత్రి వరకు టిప్పర్ల సహాయంతో మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపించడంతో మట్టి మాఫియా కు మరింత బలం చేకూరుతుంది. అధికారుల కనుసనులలోనే మట్టి మాఫియా అక్రమాలు నెలకొంటున్నాయి అని ప్రజలు ఆరోపిస్తున్నారు. బిల్లు లేని వాహనాలను అడ్డుకున్న సమయాలలోనే మట్టి తరలింపుకు అనుమతులు తీసుకుంటున్నారని లేదంటే యదేచ్ఛగా ఇష్టానుసారం మట్టి తరలింపు చేస్తున్నారని ప్రజలు తెలుపుతున్నారు. ప్రజల ఫిర్యాదు మేరకు అధికారుల పర్యవేక్షణతో మట్టిని తరలిస్తున్న వాహనాలను తనిఖీ చేసి కొన్ని వాహనాలకు మాత్రమే నామమాత్రపు జరిమానాలు విధిస్తూ చేతులు దులుపుకుంటున్న అధికారులు. గుట్టల త్రవ్వుతూ చెరువుల ఆక్రమణలకు పాల్పడుతూ పర్యావరణాన్ని దెబ్బతీస్తున్న వారిపై పోరాడి పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అడ్డుకట్ట వేస్తారా లేదా వారిపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో అని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

మినిమం వేజ్ బోర్డు నూతన చైర్మన్ కు శుభాకాంక్షలు

టీ మీడియా, జులై10, గోదావరిఖని ప్రతినిధి: మినిమం వేజ్ బోర్డ్ నూతన చైర్మన్ గా నియమితులైన కార్మిక నాయకులు జనక్ ప్రసాద్ ను హైదరాబాదులోని లేబర్ కమిషనర్ కార్యాలయంలో బుధవారం ఐటి పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మక్కానిషింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంత కాంగ్రెస్ పార్టీ సీనియర్ సింగరేణి కార్మిక నాయకులు జనక్ ప్రసాద్ రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించాలని మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్గా నియమితులైన జనక్ ప్రసాద్ను హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు పాటు, అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయక్షేత్రాన్ని సందర్శించిన మాజీ మంత్రి

టీ మీడియా, జులై 10, వనపర్తి బ్యూరో : నారాయణ్ పేట మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి వ్యవసాయక్షేత్రం(రాయచూర్)ను మాజీమంత్రి నిరంజన్ రెడ్డి వారి ఆహ్వానం మేరకు సందర్శించారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి తన వ్యవసాయ క్షేత్రంలో పండ్ల తోటలు,తాను వ్యవసాయంలో అనుసరిస్తున్న పద్ధతులు సాకుతున్న గొఱ్ఱె పోటెల్ల గూర్చి వివరించారు. సౌత్ ఆఫ్రికా నుండి తెచ్చిన గొఱ్ఱె పోటేలు ఒక్కక్కటి 70 కిలోలు ఉండడాన్ని చూసిన నిరంజన్ రెడ్డి అక్కడి వాతావరణ పరిస్థితులకు వాటిని ఎలా సాకుతున్నారు. అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. నిరంజన్ రెడ్డి తన వ్యవసాయ క్షేత్రంలో పండిస్తున్న పంటల సాగు గూర్చి వివరించి మాజీ ఎమ్మెల్యే వ్యవసాయంలో అనుసరించాలసిన మెలుకువలు గూర్చి వివరించారు. అనంతరం వారిద్దరు వ్యవసాయంతో పాటు నేడు రాష్ట్రంలో ఉన్న రాజకీయ పరిస్థితుల గూర్చి చర్చించారు. ఈ సందర్భంగా వ్యవసాయ క్షేత్రంలో నిర్వాహకులు రాజేందర్ రెడ్డిని నిరంజన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.

చిరుత పులిని సురక్షితంగా బంధించాలి..

-మండల స్థాయి అధికారులు..

టీ మీడియా, జూలై 10, మహానంది: మహానంది క్షేత్రం,మహానంది గ్రామ పరిసరాలలో గత 20 రోజులుగా చిరుత పులి సంచరిస్తూ భక్తులను, గ్రామ ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తుంది. మహానంది గ్రామం ఈశ్వర్ నగర్ కాలనీకి చెందిన చెంచునాగన్న అనే యువకుడు మంగళవారం సాయంత్రం సమయంలో బహిర్భూమికి అడవిలోకి వెళ్లడంతో, వెనకనుంచి చిరుత పులి దాడి చేయడంతో, తప్పించుకుని ప్రాణాలతో బయటపడి వచ్చాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు అడవిలోకి వెళ్లి అక్కడ చిరుత పులి పాదాలను గుర్తించారు. నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశానుసారం మహానంది గ్రామం సచివాలయంలో మహానంది తహసిల్దార్ రామచంద్రుడు అధ్యక్షతన మహానంది గ్రామ ప్రజలు, ఫారెస్ట్, పంచాయతీ, దేవాదాయ శాఖ అధికారులతో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో చిరుతను కచ్చితంగా సురక్షితంగా బంధించాలని,గ్రామం చుట్టూ 15 అడుగులు వెడల్పుతో ట్రెంచ్ ఏర్పాటు చేయాలని, గ్రామస్తులు, గ్రామ కమిటీ, మండల కమిటీ తీర్మానాలను అటవీశాఖకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సత్య శ్రీనివాసులు, ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి, ఈవో ఆర్ డి శివ నాగజ్యోతి, డిఆర్ఓ హైమావతి,ప్రతాప్, మహానంది దేవస్థానం ఆలయ ఏఈఓలు ఓ.వెంకటేశ్వర్లు,మధు, గ్రామ సర్పంచ్ చలం చలం శిరీష, పంచాయతీ సెక్రెటరీ లక్ష్మీప్రసన్న, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

స్కీమ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

టీ మీడియా, జూలై 10, మహానంది: మహానంది మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో స్కీం వర్కర్లు తమ డిమాండ్లతో కూడిన సమస్యలను పరిష్కరించాలని కోర్కెల దినం సందర్భంగా తహసిల్దార్ రామచంద్రుడుకు బుధవారం వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు..మాట్లాడుతూ స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రాజకీయ వేధింపులు అరికట్టాలని, అక్రమ తొలగింపు కార్యక్రమాలు ఆపాలని, కోరుతూ దేశవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో జూలై 10వ తేదీన నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపు నిచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు,అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

గ్రామీణ రహదారులకు మహర్దశ

ఎ ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో నిధుల మంజూరు

టీ మీడియా, జులై 10, వనపర్తి బ్యూరో : వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చచేయించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి. వనపర్తి మండల పరిధిలోని చెరువు ముందరి తండా నుంచి పెద్ద తండా వరకు బీటి రోడ్డు నిర్మాణానికి రెండు రూ. 2.40 కోట్లు, పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావుపల్లి గ్రామం నుంచి కంచిరావుపల్లి తండా వరకు బీటి రోడ్డు నిర్మాణానికి రూ. 2 కోట్లు, ఖిల్లా గణపురం మండల పరిధిలోని కర్నే తండా నుంచి మేది బావి తండా వరకు బీటి రోడ్డు నిర్మాణానికి రూ. 3 కోట్లు, వనపర్తి మండలం పిడబ్ల్యుడి రోడ్డు నుంచి చినగుంటపల్లి తండా వరకు బీడీ రోడ్డు నిర్మాణానికి రూ. 1.37 కోట్లు మంజూరయ్యాయి. ఈ పనులకు సంబంధించి త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని. గత ప్రభుత్వంలో రోడ్ల మంజూరీకి ఎన్ని ప్రయత్నాలు చేసినా నిధులు వాడుకున్నారే తప్ప రోడ్లు మంజూరు చేయలేదని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే నిధులను కేటాయించి రోడ్లను మంజూరు చేయించినందుకు వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి కి ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈత తాటి చెట్లను నరికిన వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలి

ఎ విచారణ జరిపిన ఎక్సైజ్ ఎస్ఐ గోవర్ధన్

టీ మీడియా, జులై 10, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో తాటి ఈత చెట్లు నరికించిన యాదవ కులస్తులు పెండెం బాలయ్య ,పెండెం రాజు, పెండెం వెంకటయ్య మరియు వారి కుటుంబ సభ్యులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని పెబ్బేరు మండల గౌడ సంఘం అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ డిమాండ్ చేశారు. పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో యాదవ కులస్తులు అయిన పై వ్యక్తులు జాలు కాలువ ఒడ్డున ఉన్న తాటి ఈత చెట్లను నరికి వేసిన వాటిని సందర్శించి ఎక్సైజ్ సీఐ కార్యాలయంలో మంగళవారం ఎక్సైజ్ ఎస్సై గోవర్ధన్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు తీసుకున్న అధికారులు బుధవారం రోజున రంగాపురం గ్రామంలో ఎక్సైజ్ ఎస్సై గోవర్ధన్ ఆధ్వర్యంలో విచారణ చేయడం జరిగింది. అనంతరం మండల గౌడ సంఘం అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ. తమ గౌడ సంఘం వృత్తికి దెబ్బ తీసే విధంగా దాదాపు 300 ల తాటి, ఈత చెట్లను నరికించిన యాదవ కులానికి చెందిన పెండెం బాలయ్య,పెండెం రాజు, పెండెం వెంకటయ్య, పెండెం సత్యన్న వారి కుటుంబ సభ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎవరు ఏమి చేయరనే అహంకారంతో చెట్లను నరికించాడు అని అన్నారు. ప్రభుత్వం ఒకవైపు హరితహారం లో భాగంగా కోట్లాది రూపాయలు వెచ్చించి గౌడుల అభివృద్ధి. పర్యావరణ రక్షణ కోసం కోసం తాటి ఈత చెట్లను నాటుతుంటే గ్రామాల్లో పెత్తందారులు చెట్లను నరికి వేస్తూ గీత కార్మికుల ఉపాధిని దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని వెంటనే అరెస్టు చేసి ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం ఎక్సైజ్, పోలీస్, అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని మండల గౌడ సంఘం తరపున డిమాండ్ చేశారు. వారిని అరెస్ట్ చేయని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంగాపురం గ్రామస్తులు గౌడ కుల సంఘం నాయకులు రాజు గౌడ్,వేణు గౌడ్,వెంకట స్వామి గౌడ్, సింగల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, గ్రామ రైతులు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

బిజెపి పతాధికారుల సమావేశంలో పాల్గొన్న -మాజీ ఎంపీ పోతుగంటి రాములు

ఎ అభ్యర్థి భరత్ ప్రసాద్

టీ మీడియా, జులై 10, వనపర్తి బ్యూరో : వనపర్తి లక్ష్మి కృష్ణ గార్డెన్లో బిజెపి పతాధికారుల సమావేశానికి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ పోతుగంటి రాములు, అభ్యర్థి భరత్ ప్రసాద్ పాల్గొనడం జరిగింది. బిజెపి ఎంపీ ఎలక్షన్లో వనపర్తిలో 2000 మెజార్టీ ఇచ్చినందుకు వనపర్తి పట్టణ అధ్యక్షుడికి బచ్చురాముకు పోతుగంటి భరత ప్రసాద్ శాలువాతో సన్మానం చేయడం జరిగింది. దేశ ప్రధాని నరేంద్ర మోడీ బిజెపి మీద నమ్మకం పై ప్రజలపైన సంక్షేమ పథకాలను అందించినందుకు మనకు ప్రజలకు చాలా దగ్గరగా ఉన్నామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయనందుకు వచ్చే మున్సిపాలి ఎలక్షన్ లో బిజెపి వైపు కొందరు కౌన్సిలర్లు ప్రజలు మొగ్గు చూపుతున్నారని వనపర్తి అసెంబ్లీలో అరవై మూడు వేల ఓట్లు వేసినారు. రాబోయే కాలంలో వనపర్తి చైర్మన్ కౌన్సిల్, సర్పంచుల ఎలక్షన్లు వస్తున్నాయి కాబట్టి దగ్గర్లో ఉన్నాయి ప్రతి ఒక్కరు ప్రతి వార్డులో ఇదే విధంగా కష్టపడితే వనపర్తి లోని మున్సిపల్ చైర్మన్ గా జెండా ఎగరవేస్తుందని భరతప్రసాద్ తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి బిజెపి ఇన్చార్జిగా అశోక్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, శ్రీశైలం, పురుషోత్తం రెడ్డి, సుమిత్రమ్మ, బాశెట్టి శీను, శ్రీనివాస్ గౌడ్, రామన్ గౌడ్, పెద్దిరాజు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

వరదలకు అస్సాం అతలాకుతలం.

- 92కు పెరిగిన మృతులు

టి మీడియా, జులై 10.అస్సాం : లో వరద బీభత్సం కొనసాగుతోంది. ఈ వరదలు జన జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు రాష్ట్రంలోని అన్ని నదులు ప్రమాదకరస్థాయిని మించి ప్రవహించాయి. అయితే, ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ప్రధాన నదులు, వాటి ఉపనదుల్లో నీటి మట్టం తగ్గుముఖం పట్టినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 17.70 లక్షల మంది వరదలకు తీవ్ర ప్రభావితులయ్యారు. వరదల కారణంగా నిన్న ఒక్కరోజే ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. అస్సాం డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ప్రకారం.. మంగళవారం ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. కాచర్‌లో ఇద్దరు మరణించగా.. ధుబ్రి, ధేమాజీ, సౌత్ సల్మారా, నాగావ్, శివసాగర్ జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఈ ఏడాది వరదలు, కొండ చరియలు విరిగిపడటం, తుపానుల కారణంగా రాష్ట్రంలో మృతి చెందిన వారి సంఖ్య 92కు పెరిగింది. అందులో ఒక్క వరదల కారణంగానే 79 మంది ప్రాణాలు కోల్పోయారు. **వరదలకు 17.70 లక్షల మంది ప్రభావితం..** వరదల కారణంగా శుక్రవారం నాటికి 27 జిల్లాల్లో 18.80 లక్షల మంది ప్రభావితం కాగా.. మంగళవారం నాటికి ఆ సంఖ్య 17.70 లక్షలకు తగ్గింది. 38,870.3 హెక్టార్ల సాగు భూములు ముంపునకు గురయ్యాయి. 3,54,045 జనాభా కలిగిన ధుబ్రి జిల్లా ఈ వరదలకు తీవ్రంగా ప్రభావితమైంది. ఆ తర్వాత కాచర్ (1,81,545 మంది జనాభా), శివసాగర్ (1,36,547), బార్‌పేట (1,16,074), గోలాఘాట్ (1,09,475) వరద ప్రభావానికి గురైనట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 48,021 మంది బాధితులు 507 సహాయ శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. సుమారు 1,04,665 మందికి అధికారులు సహాయక సామగ్రిని అందించారు.

కజిరంగా పార్క్‌లో 159 వన్యప్రాణులు మృత్యువాత

ప్రఖ్యాత కజిరంగా నేషనల్ పార్క్ ను ఇటీవలే కాలంలో ఎన్నడూ లేనివిధంగా వరదలు ముంచెత్తాయి. దీంతో మొత్తం 159 వన్యప్రాణులు మరణించాయి. 20 జంతువులు వరదలో కొట్టుకుపోయాయి. సుమారు 133 జంతువులను అధికారులు రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ వదరలకు రాష్ట్రంలో 13,66,829 జంతువులు ప్రభావితమయ్యాయి. వరదల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా 94 రోడ్లు పూర్తిగా దెబ్బతినగా.. మూడు వంతెనలు కొట్టుకుపోయాయి. 26 ఇళ్లు, ఆరు కట్టలు కూడా దెబ్బతిన్నాయి. ఇక నిమతిఘాట్, తేజ్‌పూర్, గౌహతి, ధుబ్రి వద్ద బ్రహ్మపుత్ర నది ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తోంది.

రిజర్వ్ ఫారెస్ట్ లోకి ఎవరిని అనుమతించవద్దు

- కలెక్టర్ రాజకుమారి

టీ మీడియా, జులై 10, మహానంది: మహానంది పరిసర ప్రాంతాలలో చిరుత సంచరిస్తున్న నేపథ్యంలో రిజర్వ్ ఫారెస్ట్ లోకి ప్రజలెవరూ వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ మహానంది అటవీ పరిసర ప్రాంతాలలో చిరుత సంచరిస్తున్న నేపథ్యంలో, ప్రజలు బహిర్భూమికని లేదా వెదురు కర్రల సేకరణకని నిషేధిత అటవీ ప్రాంతంలో సంచరించి, ప్రమాదాలకు గురి కావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం గిరిజన యువకుడిపై చిరుత లేదా ఇతర జంతువు దాడి చేసిందా అన్న విషయంపై ఫారెస్ట్ అధికారులు వెల్లడించాల్సి ఉందన్నారు. ఈ సంఘటనను దృష్టిలో ఉంచుకొని ప్రజలెవరూ, అటవీ ప్రాంతంలోనికి వెళ్ళవద్దన్నారు. ఇందుకు సంబంధించి ఫారెస్ట్, రెవెన్యూ, పంచాయతీ, ఎండోమెంట్ అధికారులతో కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేశామని,ఇందులో గ్రామ పెద్దలను కూడా భాగస్వాములను చేసి, గ్రామసభ నిర్వహించి, అందరి సమక్షంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై నిర్ధారిస్తారన్నారు. నంద్యాల జిల్లాలో 32 శాతం అడవులు ఉన్నాయని, ఇందులో భాగంగానే టైగర్ రిజర్వ్ జోన్ ఉన్నందున పులులు, వన్యప్రాణుల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ఒకవైపు ఉందని,అలాగే రిజర్ ఫారెస్ట్ లోకి ప్రవేశించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు కూడా మనపై వున్నాయన్నారు. మహానంది దేవస్థానానికి సంబంధించిన పూలు, పండ్లు, ఇతర వేస్ట్ మెటీరియల్ అటవీ ప్రాంతంలో వేయడం కారణంగా కోతులు, కుక్కలు, ఇతర వన్యప్రాణులు ఆహార నిమిత్తం రావడం వల్ల, చిరుత సంచరిస్తుందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. వేస్ట్ మెటీరియల్ను క్లియర్ చేయడంతో పాటు బయోమైనింగ్ చేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులను ఆదేశించామని కలెక్టర్ తెలిపారు. గోశాల చుట్టూ గ్రీన్ నెట్ వేశామని దీన్ని మరింత విస్తృత పరచాలని ఫారెస్ట్ అధికారులను సూచించామన్నారు. గ్రీన్ నెట్ వేయడం వల్ల చిరుత సంచారాన్ని నియంత్రించవచ్చన్నారు. రిజర్వు అటవీ ప్రాంతంలోకి ప్రజలు ఎవరూ వెళ్లకుండా పెద్ద పెద్ద బోర్డులు, ప్రజలందరికీ కనపడేలా ప్రదర్శించాలని, అటవీ అధికారులకు సూచించినట్లు కలెక్టర్ తెలిపారు. మహానంది దేవస్థానానికి అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారని, వచ్చిన భక్తులు కూడా అటవీ ప్రాంతంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఫారెస్ట్ అధికారులకు ఆదేశించామన్నారు. పులుల సంరక్షణకు అటవీ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని, ఎలాంటి పరిస్థితుల్లో కూడా ప్రజలెవరు రిజర్వ్ అటవీ ప్రాంతంలోకి ఎవరూ వెళ్ళవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

గీట్ల జనార్దన్ రెడ్డి చిరస్మరణీయులు

టీ మీడియా, జులై10, గోదావరిఖని ప్రతినిధి: పారిశ్రామిక ప్రాంతాన్ని గోదావరిఖనిగా నామకరణం చేసిన మహనీయులు అప్పటి సర్పంచ్ గిట్ల జనార్దన్ రెడ్డి చిరస్మరణీయులు అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ అన్నారు. గీట్ల జనార్ధన్ 86వ జయంతి సందర్భంగా గాంధీనగర్లో ఆయన విగ్రహానికి మాజీమంత్రి , మాజీ ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనార్దన్ రెడ్డి గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి విశేష సేవలు అందించారని, ఆయనతోనే అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జనార్దన్ రెడ్డి ఆశించిన విధంగానే రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్నామని చెప్పారు. ఆయన స్ఫూర్తితోనే రామగుండం అభివృద్ధికి పాటుపడుతున్న మనీ అన్నారు. కాలుష్యం ఎక్కువగా ఉన్న పారిశ్రామిక ప్రాంతంలో జిపిపిపిపిజి సంస్థ ద్వారా చెట్లను నాటి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ఎంతగానో కృషి చేశారని అన్నారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజయ్య, అచ్చ వేణు, తిరుపతి, సింహాచలం, రత్నాకర్, శ్రీనివాస్, రమేష్ శరత్ కుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కబ్జా కోరుల బారి నుండి మమ్మల్ని కాపాడండి.